సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం । 18 । ఫిబ్రవరి । 2024



108 సిబ్బంది మానవత్వం

చెట్టుపై నుంచి జారిపడి లేవలేని స్థితిలో ఉన్న వ్యక్తిని 108 సిబ్బంది చికిత్స నిమిత్తం జోలీలో మోసుకుని ఆస్పత్రికి తరలించారు.

8లో



మహిళల అభ్యున్నతికి ప్రత్యేక కృషి

8లో

మహిళల అభ్యున్నతికి సీఎం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ అన్నారు.



మంచి మార్గంలో నడవాలి

గిరి యువత మంచి మార్గంలో నడవాలని సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ చరయన్ రాజు సూచించారు.

8లో

న్యూస్‌రీల్

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

రంపచోడవరం: రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల పరిధిలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి ఇంగ్లీషు మీడియంలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్టు ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే తెలిపారు. రెండు బాలురు, మూడు బాలికల గురుకులాల్లో ఇంగ్లీషు మీడియంలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతీ పాఠశాలకు ఐదో తరగతిలో 80 సీట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎస్టీ–55, ఎస్సీ–10, ఓసీ–2, ఉద్యోగస్తుల కోటా–2, పీహెచ్‌సీ–2, పీటీజీ –5 చొప్పున మొత్తం 400సీట్లు ఉన్నాయని ఆయన వివరించారు. అలాగే ఆరో తరగతిలో –12, ఏడో తరగతిలో–8, 8వ తరగతిలో 5, 9వ తరగతిలో –11 సీట్లు బ్యాక్‌లాగ్ సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 10తేదీ వరకు గడువు ఉందని ఆయన పేర్కొన్నారు.

బ్యాంకింగ్ సేవలు మరింత విస్తరణ

- ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ చిరంజీవి వెంకటేష్



బ్రాంచి భవనాన్ని ప్రారంభిస్తున్న ఆర్‌ఎం

పెదబయలు: గిరిజన ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలు మరింత విస్తరించినట్టు ఆ బ్యాంక్ రీజనల్ మేనేజర్ (అనకాపల్లి) చిరంజీవి వెంకటేష్ తెలిపారు. శనివారం ఆయన పెదబయలులో నూతన భవనంలో ఏర్పాటుచేసిన బ్రాంచిని ప్రారంభించారు. ఇదే బ్రాంచిలో రూ.55 కోట్ల టర్నోవర్ జరుగుతుండగా 13 వేల మంది ఖాతాదారులు ఉన్నారన్నారు. బ్యాంకు అందిస్తున్న సేవలు, వాటి ప్రయోజనాలను ఆయన వివరించారు.డివిజనల్ బ్యాంకు మేనేజర్ నాగరాజు,పెదబయలు బ్యాంకు మేనేజర్ కర్రి కృష్ణ, క్యాషియర్ వరహాలలోవ, వెలుగు ఏపీఎం కళావతి, బ్యాంక్ మిత్రలు కొండబాబు,శ్రీను, త్రినాథ్, ఈశ్వర్, సుహాసిని, శకుంతల,భూలక్ష్మి, మణి పాల్గొన్నారు.

జిల్లా విజిలెన్సు కమిటీ సభ్యుడిగా బాలు



అక్కిస బాలు

రంపచోడవరం: జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడిగా హ్యూమన్ రైట్స్ వాచ్ ఏపీ అధ్యక్షుడు బాలు అక్కిసను జిల్లా కలెక్టర్ నియమించారు. బడుగు బలహీన వర్గాల వారి మానవ హక్కులు, న్యాయం కోసం కృషి చేసినందుకు కేంద్ర మాజీ మంత్రి, ప్రముఖ న్యాయవాది శాంతిబేషన్ చేతుల మీదుగా ఢిల్లీలో ఓపీ మంగా జాతీయ అవార్డును గతంలో ఆయన పొందారు.ఎస్సీ,ఎస్టీల హక్కుల పరిరక్షణ కోసం తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తానని, కమిటీలో స్థానం కల్పించిన కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య



నందిని (ఫైల్)

చింతపల్లి రూరల్: వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మండల కేంద్రం చింతపల్లిలోని పెద్ద పైపు వీధిలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుందని ఎస్‌ఐ అరుణ్‌కిరణ్ తెలిపారు. ఇదే ప్రాంతానికి చెందిన వివాహిత చింత నందిని (23) శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందిందన్నారు. ఈమె భర్త చింతా రమేష్ తాపీమేస్త్రిగా పని చేస్తున్నట్టు తెలిపారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

జీవనోపాధికి స్త్రీనిధి



లక్ష్మీదుర్గ నిర్వహిస్తున్న కిరాణా దుకాణం



స్వాతి నిర్వహిస్తున్న చేపల చెరువు

కూనవరం మండలం కూనవరం గ్రామానికి చెందిన ఈమె పేరు గొట్టాల లక్ష్మీదుర్గ. సాధారణ గృహిణి. డ్వాక్రా సంఘంలో సభ్యురాలైన ఆమె డ్వాక్రా రుణాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కిరాణా దుకాణం పెట్టాలనే లక్ష్యంతో రూ.1.50 లక్షల యూనిట్‌కు 2020లో స్త్రీనిధి ద్వారా రూ.లక్ష రుణం పొందారు. దీనికి సొంతంగా రూ.50 వేలు కలిపి సాయి పేరిట కిరాణా దుకాణం ప్రారంభించారు. వ్యాపారం సజావుగా సాగుతుండడంతో ప్రస్తుతం ఏడాదికి రూ.2 లక్షల టర్నోవర్ సాధిస్తూ నెలకు రూ.20 వేల ఆదాయం పొందుతున్నారు. తన ఆదాయాన్ని పిల్లల చదువులతో పాటు కుటుంబ అవసరాలకు వినియోగిస్తున్నట్టు లక్ష్మీదుర్గ చెప్పారు.

ఎటపాక మండలం కొత్తూరు నారాయణపురానికి చెందిన ఈమె పేరు ఇర్పా స్వాతి. ముద్దమందారం డ్వాక్రా గ్రూపులో సభ్యురాలు. ఈమె గతంలో సొంతంగా చిన్న చేపల చెరువు నిర్వహించేవారు. దానిని మరింత పెంచేందుకు గాను స్త్రీనిధి ద్వారా రూ 2.50 లక్షలు రుణంగా తీసుకున్నారు. వీటితో గ్రామంలోని పెద్ద చెరువు ఏర్పాటు చేసుకుని చేపల పెంపకం చేపట్టారు. పెద్దగా ఎదిగిన తరువాత విక్రయిస్తూ ఆర్థికంగా బలోపేతం అయ్యారు. చేపల పెంపకం ద్వారా ఆరు నెలలకు రూ.లక్ష ఆదాయం వస్తోందని, ఖర్చులు రూ.40 వేలు మినహాయిస్తే రూ.60 వేల లాభం వస్తోందని ఆమె పేర్కొన్నారు. ఆదాయాన్ని పిల్లల చదువులు, కుటుంబ అవసరాలకు కేటాయిస్తున్నామని తెలిపారు.

- ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో స్వయంసమృద్ధి
- 18 వేల డ్వాక్రా మహిళలకు రూ.80 కోట్ల మేర స్త్రీనిధి సాయం
- అన్ని రంగాల్లో రాణింపు
- కుటుంబ పోషణకు చేయూత

చింతూరు: మహిళల ఆర్థికాభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూత మంచి ఫలితాలనిస్తోంది. మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన చర్యలు మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదపడుతున్నాయి. జిల్లాలోని మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున డ్వాక్రా రుణాలతో పాటు కుటీర పరిశ్రమలు, డెయిరీ యూనిట్లు, చేపల చెరువులతో పాటు ఇతర వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా స్త్రీనిధి రుణాలను విరివిగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో జిల్లాలో 18 వేలకు పైగా మహిళలకు సుమారు రూ.80 కోట్ల మేర స్త్రీనిధి పథకంలో రుణాలు అందజేశారు.

రుణాల వివరాలు

సంవత్సరం	గ్రూపులు	సభ్యులు	రుణాలు (రూ.కోట్లలో)
2019-20	589	1,366	6.79
2020-21	603	1,712	8.65
2021-22	2,362	5,841	17.96
2022-23	621	2,015	9.59
2023-24	1,751	7,173	36.88
మొత్తం	5,926	18,107	79.87

గత ప్రభుత్వానికి భిన్నంగా..

డ్వాక్రా మహిళలందరూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం గతానికి భిన్నంగా చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో గ్రూపులో పదిమంది సభ్యులుంటే కేవలం నలుగురికి మాత్రమే స్త్రీనిధి వర్తించేది. అదికూడా రూ.20 వేల నుంచి రూ. 50 వేలు మాత్రమే రుణంగా ఇచ్చేవారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఈ పథకం కింద గ్రూపులోని పది మందికి రుణం ఇస్తున్నారు. యూనిట్‌ను విలువను బట్టి కూడా రుణ మొత్తాన్ని పెంచుతున్నట్టు వైఎస్సార్ క్రాంతిపథం అధికారవర్గాలు తెలిపాయి.

కుటుంబ పోషణకు తోడ్పాటు



డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న స్త్రీనిధి రుణాలు వారి కుటుంబపోషణకు తోడ్పాటు అందిస్తున్నాయి. పాత వ్యాపారాలు నిర్వహించే వారికి వ్యాపారాభివృద్ధికి, కొత్త వ్యాపారాలు పెట్టుకునే వారిని ప్రోత్సహించి రుణాలు అందిస్తున్నాం. స్త్రీనిధి రుణాలపై డ్వాక్రా సంఘాల సమావేశాల్లో అవగాహన కల్పించి రుణాలు తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం.

– కామరాజు, ఏజీఎం, స్త్రీనిధి, పాడేరు

విధి నిర్వహణలో నిజాయితీ, పారదర్శకత కీలకం



కలెక్టర్ సుమిత్‌కుమార్ దంపతులకు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న గిరి మహిళలు



కలెక్టర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న జేసీ భావన వశిష్ఠ, చిత్రంలో సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, ఏఎస్పీ ప్రతాప్ శివకిషోర్

- కలెక్టర్ సుమిత్‌కుమార్
- ఘనంగా వీడ్కోలు

సాక్షి,పాడేరు: ప్రజల సంక్షేమం లక్ష్యంగా విధుల నిర్వహణలో నిజాయితీ, పారదర్శకతలే ప్రధానమని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళుతున్న ఆయనను అధికార యంత్రాంగం శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సభలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పనిచేయడం అదృష్టంగా భావించి సేవలందించాలని సూచించారు. గిరిజనులవి స్వచ్ఛమైన హృదయాలని, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు. గిరిజనాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. గిరిజనుల సేవే పరమార్థంగా భావించి సేవలందించాలన్నారు. జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ మాట్లాడుతూ కలెక్టర్ సేవా స్ఫూర్తితో తాను కూడా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఐటీడీఏ పీవో వి.అభిషేక్ మాట్లాడుతూ కలెక్టర్ సుమిత్‌కుమార్ సహకారంతో ఉత్తమ సేవలు అందించగలుగుతున్నానన్నారు. అనంతరం సుమిత్‌కుమార్‌ను అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పలు సంఘాల నేతలు ఘనంగా సన్మానించారు. జేసీ భావన వశిష్ఠ, పాడేరు,రంపచోడవరం,చింతూరు ఐటీడీఏ పీవోలు అభిషేక్, సూరజ్ గనోరే, చైతన్య, చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్‌శివ కిషోర్, పాడేరు సబ్‌కలెక్టర్ ధాత్రిరెడ్డి సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అలాగే అన్నిశాఖల అధికారులు,ఉద్యోగులు,పలు సంఘాల నేతలు,రాజకీయ నేతలు ఆయనకు వీడ్కోలు పలికారు.

కదిలివచ్చిన అభిమానం

బదిలీపై వెళుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, అతని సతీమణిలకు తలారిసింగి జంక్షన్ వద్ద మహిళా ఉద్యోగులంతా బొట్టుపెట్టి గిరిజన సాంప్రదాయంలో స్వాగతం పలికారు.అక్కడ నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న కలెక్టరేట్ వరకు ఊరేగించారు. వారిపై పూలవాన కురిపించి అభిమానం చాటుకున్నారు. గిరిజన యువతుల థింసా నృత్యాలు,గిరిజన విద్యార్థులు బ్యాండ్‌తో ఊరేగింపు సంబరాన్ని తలపించింది. వారి అభిమానానికి కలెక్టర్ సుమిత్ కుమార్ మురిసిపోయారు. ఐటీడీఏ ఏపీవో ప్రభాకర్,ఎస్‌డీసీలు లక్ష్మణమూర్తి,శర్మ,అంబేద్కర్, గిరిజన సంక్షేమ ఈఈలు డీవీఆర్‌ఎం రాజు, వేణుగోపాల్,డీడీ కొండలరావు పాల్గొన్నారు.

సేవలు ఆదర్శనీయం: ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



జిల్లాకు తొలికలెక్టర్‌గా సుమిత్‌కుమార్ సేవలు ఆదర్శనీయమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కొనియాడారు. బదిలీపై వెళుతున్న ఆయనను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి జ్ఞాపిక అందజేశారు.

వణికిస్తున్న చలిగాలులు

- చింతపల్లిలో 8.5, మినుములూరులో 12.5, అరకులోయలో 12.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతల నమోదు

సాక్షి,పాడేరు: ఏజెన్సీని చలిగాలులు వదలడం లేదు. మన్యంలో కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 8.5డిగ్రీలు,పాడేరు మండలం మినుములూరు కేంద్ర కాఫీబోర్డులో 12.5డిగ్రీలు,అరకులోయ కేంద్ర కాఫీబోర్డులో 12.8డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు శనివారం నమోదయ్యాయి. సాయంత్రం నుంచి చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటోంది. రాత్రి వేళల్లో ప్రజలు చలిమంటలను ఆశ్రయిస్తున్నారు.

పిప్పళ్ల రైతులకు ఊరట

- భారీగా పెరిగిన ధర
- గతేడాది కిలో రూ.250 నుంచి రూ.280
- ప్రస్తుతం రూ.360 నుంచి 400
- కొనుగోలు చేస్తున్న వ్యాపారులు



వారపు సంతలో పిప్పళ్ల కొనుగోళ్లు

ముంచంగిపుట్టు: పిప్పళ్లకు మంచి ధర లభిస్తుండటంతో గిరి రైతుల్లో ఆనందం నెలకొంది. ధర లేక కొన్నేళ్లుగా నిరాశతో ఉన్న వారికి పెరిగిన ధర ఊరట నిస్తోంది. గత ఏడాది కిలో రూ.250 నుంచి రూ.280 వరకు మాత్రమే ధర ఉండేది. దీనివల్ల శ్రమకు తగిన ఆదాయం లేక నిరాశకు గురయ్యేవారు. ప్రస్తుతం ముంచంగిపుట్టు, పెదబయలు, జి.మాడుగుల మండలాల్లో జరిగే వారపు సంతల్లో మంచి ధర లభిస్తోంది. వ్యాపారులు కిలో రూ.350 నుంచి రూ.400కు కొనుగోలు చేస్తున్నట్టు పిప్పళ్ల రైతులు తెలిపారు. గతేడాదితో పోలిస్తే కిలోకు అదనంగా రూ.100 వస్తోందని వారు తెలిపారు.

పార్టీ విజయమే లక్ష్యంగా..



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

- 34 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు, పరిశీలకులతో సమావేశం
- హాజరైన వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్లు



హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, పరిశీలకులు

సాక్షి, విశాఖపట్నం: ఉత్తరాంధ్రలో గత ఎన్నికల్లో కన్నా ఎక్కువ స్థానాల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించేలా కృషి చేయాలని ఆ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎండాడ లాకాలేజీ సమీపంలో గల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఉత్తరాంధ్రలోని పార్టీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, నియోజకవర్గ పరిశీలకులతో ఆయన సమావేశమయ్యారు. ముందుగా పార్టీ కార్యాలయంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏ క్షణంలోనైనా ఎన్నికల నగరా మోగనుందని, రానున్న 60 రోజులు చాలా కీలకమన్నారు. రాష్ట్ర ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇందులో ఉత్తరాంధ్ర ప్రజలు ముఖ్యపాత్ర పోషించనున్నారని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్నికల సమయంలో బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణకు సంబంధించి మార్గదర్శకం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రాజన్నదొర, మంత్రులు సీదిరి అప్పలరాజు, డిప్యూటీ రీజనల్ కోర్డినేటర్లు గుడివాడ అమర్‌నాథ్, మజ్జి శ్రీనివాసరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, బొడ్డేడ ప్రసాద్, పరీక్షిత్‌రాజు, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, బెల్లాన చంద్రశేఖర్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్‌కుమార్, తిప్పల నాగిరెడ్డి, గొల్ల బాబురావు, పెట్ల ఉమాశంకర్ గణేష్, కంబాల జోగులు, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, గొర్లె కిరణ్‌కుమార్, రెడ్డి శాంతి, బొత్స అప్పలనర్సయ్య, బడుకొండ అప్పలనాయుడు, శంబంగి చినఅప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, పుష్ప శ్రీవాణి, అలజంగి జోగారావు, కళావతి, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, సురేష్‌బాబు, దువ్వాడ శ్రీనివాసరావు, పాలవలస విక్రాంత్, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, సమన్వయకర్తలు కె.కె రాజు, ఆడారి ఆనంద్, మత్సరాస విశ్వేశ్వరరాజు, రేగం మత్స్యలింగం, తలా రాజేష్, ఉరుకూటి రామచంద్రరావు(చందు), మలసాల భరత్‌కుమార్, నియోజకవర్గ పరిశీలకులు హాజరయ్యారు.

సేవలకు సలాం

- వలంటీర్లకు పురస్కారాలతో సత్కారం
- 15 మంది సేవా వజ్ర, 110 మంది సేవా రత్న, 5451 మంది సేవా మిత్రకు ఎంపిక
- సత్కరిస్తున్న ప్రభుత్వం



పింఛను పంపిణీ చేస్తున్న సేవా వజ్ర పురస్కార గ్రహీత శోభకోట వలంటీర్ మర్రి శాంతి కుమారి

సాక్షి,పాడేరు: జిల్లాలోని 22 మండలాల్లో 5,561 మంది గ్రామ వలంటీర్లు నిస్వార్థంగా ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్నారు. వారి కష్టసుఖాలతో మమేకమవుతూ ప్రభుత్వ ఆశయం నెరవేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో వలంటీర్లంతా ప్రజలకు ఏ కష్టమొచ్చినా వారి వెన్నంటి ఉంటున్నారు. వీరి సేవలను గుర్తించిన ప్రభుత్వం పురస్కారాలతో సత్కరిస్తోంది.

సేవా వజ్రకు..

జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్న 15 మందిని సేవా వజ్ర పురస్కారాలకు ప్రభుత్వం ఎంపిక చేసింది. అరకులోయ మండలం మాదెల వలంటీర్ కొర్రా కుమారి,పెదలబుడు–1లో నందిబడి ఈశ్వరమ్మ, హుకుంపేట మండలం శోభకోటకు చెందిన మర్రి శాంతికుమారి, భీమవరానికి చెందిన మర్రి రాంబాబు, డుంబ్రిగుడ మండలం గుంటసీమలో సొంటెని బొంజుబాబు, చింతపల్లి–2లో వంతాల రాంబాబు, చౌడుపల్లిలో ఉగ్రంగి బింధుకుమారి, కొయ్యూరు మండలం శరభన్నపాలెంలో శెట్టి కౌసల్య, రేవళ్లలో సాలెబు సింహాచలం, పాడేరు మండలం గొండెలిలో బోనంగి శైలజ, రంపచోడవరం మండలం రంపలో అన్నిక ఆదిలక్ష్మి, ఎటపాక మండలం కన్నాయిగూడెంలో సోది చిన్నబ్బాయి, దేవీపట్నం మండలం శరభవరంలో పోడియం సురేష్‌దొర, రాజవొమ్మంగి మండలం చికిలింటలో జుర్రా బంగార్రాజు, అమినబడలో జమితి రాజబాబు ఎంపికయ్యారు. వీరికి ప్రభుత్వం రూ.45 వేల నగదు పురస్కారం, ప్రశంసాపత్రం, మెడల్, బ్యాడ్జీని అందజేస్తుంది.

సేవా రత్నకు..

జిల్లాలోని 110మంది గ్రామ వలంటీర్లు సేవారత్న పురస్కారాలకు ఎంపికయ్యారు. వీరికి ప్రభుత్వం రూ.30 వేల నగదు పురస్కారం, ప్రశంసాపత్రం అందజేస్తుంది.

సేవా మిత్రకు..

జిల్లాలోని 5451 మంది గ్రామ వలంటీర్లకు సేవా మిత్ర అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. వీరికి రూ.15వేల నగదు పురస్కారం అందజేసి, బ్యాడ్జీ, శాలువతో సత్కరించనుంది.

వైవీ సుబ్బారెడ్డికి విశ్వేశ్వరరాజు ఆత్మీయ సన్మానం



రాజ్యసభ అభ్యర్థి సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న పాడేరు అసెంబ్లీ సమన్వయకర్త విశ్వేశ్వరరాజు

సాక్షి, పాడేరు: వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్, రాజ్యసభ అభ్యర్థి వై.వి. సుబ్బారెడ్డిని వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు శనివారం విశాఖలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయనకు దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మహిళల అభ్యున్నతికి ప్రత్యేక కృషి



జడేరులో వైఎస్సార్ ఆసరా చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు



హాజరైన మహిళలు

- ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన సీఎం జగన్
- రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత బాబు
- ఘనంగా ఆసరా పంపిణీ సంబరాలు

గంగవరం : మహిళల అభ్యున్నతి, ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ అన్నారు. శనివారం జడేరు గ్రామంలో వైఎస్సార్ క్రాంతిపథం ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో పాల్గొన్న వారికి ఘన స్వాగతం లభించింది. మండలానికి చెందిన 333 డ్వాక్రా సంఘాలకు రూ.1.40 కోట్ల ఆసరా, 81 స్వయం సహాయ సంఘాలకు రూ.67 లక్షల స్త్రీనిధి చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు రుణాలు మాఫీ చేస్తామన్న చంద్రబాబు హామీ మరిచి మోసం చేశారన్నారు. 2019లో సీఎం జగనన్న అక్కచెల్లెమ్మలకు అండాగా నిలిచారన్నారు.

ఎమ్మెల్సీ అనంత బాబు మాట్లాడుతూ పాలనలో జగనన్న విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 45 వేల మంది డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు రూ. 80 కోట్ల మేర రుణ మాఫీ చేశారన్నారు. గడిచిన నాలుగేళ్లలో గంగవరం మండలంలోని అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ ఆసరా పథకంలో నాలుగు దఫాలుగా మండలంలో 333 సంఘాలకు రూ 4.14కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ 80.50లక్షలు, వైఎస్సార్ చేయూతలో రూ.10.72 కోట్లు, బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ 38.44కోట్లు , స్త్రీ నిధి ద్వారా 81 సంఘాలకు రూ. 67లక్షలు ప్రభుత్వం జమచేసిందన్నారు. మండలంలో సంక్షేమానికి , అభివృద్ధి కార్యక్రమాలకు రూ.228 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. జడేరులో రూ.42 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.21లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే భవనాన్ని వారు ప్రారంభించారు. జగ్గంపాలెం గ్రామానికి చెందిన కారం భవాని కోలాట బృందం ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వైఎస్సార్ క్రాంతి పథం ఏపీడీ అల్లాడి శ్రీనివాస్, డీపీఎం అపర్ణ, ఎంఎంఎస్ అధ్యక్షురాలు శారపు పావని, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి , జెడ్పీటీసీ బేబీరత్నం, వైస్ఎంపీపీలు రామతులసి, గంగాదేవి, ఎంపీటీసీ సభ్యులు పద్మావతి, వెంకటలక్ష్మి, కనకలక్ష్మి, సర్పంచ్‌లు మల్లికార్జునదొర, కురసం అక్కమ్మ, కలుముల అక్కమ్మ, రామలక్ష్మి, లక్ష్మి, పార్వతి, శివ, మరిడమ్మ, లీలావతి, మొల్లేరు సొసైటీ డైరెక్టర్ పండా సిద్దార్థ, డిసిసిబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ అరకుపార్లమెంట్ జిల్లా కార్యదర్శి దిండి బాబి, పార్టీ మండల కన్వీనర్ అప్పలరాజు, ఇన్‌చార్జ్ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ సమస్యను పరిష్కరించిన ప్రభుత్వం

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే, అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

చింతపల్లి రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతీ సమస్యకు పరిష్కారం చూపిందని పాడేరు ఎమ్మెల్యే, అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఆమె మండల కేంద్రం అంబేద్కర్ కాలనీలో రూ.6 లక్షల పంచాయతీ నిధులతో నిర్మించనున్న సీసీ డ్రైనేజీ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం అదే కాలనీలో గూడు లేని 20 మందికి 200 సిమెంటు రేకులను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ఆమె వివరించారు. అవినీతి రహిత సంక్షేమ పాలనను తమ ప్రభుత్వం అందించిందన్నారు.

పార్టీ మారింది గిడ్డి ఈశ్వరి.. ప్రజలు కాదు

వైఎస్సార్‌సీపీ తరపున గెలిచిన గిడ్డి ఈశ్వరి స్వార్థ ప్రయోజనాలకోసం పార్టీ మారినా ప్రజలు మాత్రం జగనన్న వెంటే ఉన్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి విమర్శించారు. టీడీపీలో ఉన్న వారికి అదే పార్టీ కండువాలు వేసి చేరుతున్నట్టు తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. పార్టీ నుంచి..ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన ఆమె తమ నాయకుడిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు తమర్బ నర్సింగరావు, ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీడీవో వీరసాయి బాబు, వైస్ ఎంపీపీలు శారధ, వెంగళరావు, డీసీసీబీ డైరెక్టర్ మోరి రవి, కోఆప్షన్ సభ్యులు నాజర్‌వలీ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మీరా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎస్సీ సెల్ మహిళ అధ్యక్షురాలు గెద్దం సోమరాజు,ఎస్సీ సెల్ అధ్యక్షులు పెద్దపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మంచి మార్గంలో నడవాలి

- సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ చరయన్‌రాజ్
- గిరి యువతకు వాలీబాల్ పోటీలు



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అసిస్టెంట్ కమాండెంట్ చరయన్ రాజ్

పెదబయలు: గిరిజన యువత మంచి మార్గంలో నడుచుకోవడమే కాకుండా సేవా భావాన్ని పెంపొందించుకోవాలని సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పి.చరయన్ రాజు సూచించారు. సీఆర్పీఎఫ్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా సీఆర్పీఎఫ్ 198 బెటాలియన్ కమాండెంట్ రాజేష్ పాండే ఆదేశాల మేరకు శనివారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. దీనిని అసిస్టెంట్ కమాండెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చరయన్ రాజు మాట్లాడుతూ గిరిజన యువత కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏటా సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. గిరిజన యువతలో క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.మారుమూల గ్రామాలకు వెళ్లినప్పుడు పోలీసులకు దూరంగా ఉండేవారని నేడు గిరిజన గ్రామాల ప్రజలు తమ సమస్యలను ఫోన్ ద్వారా, నేరుగా వచ్చి తెలియజేస్తున్నారన్నారు. గ్రామాల్లో చదువుకుని ఖాళీగా ఉన్న గిరిజన యువత కోసం ఉద్యోగాల కోసం పోలీసుశాఖ శిక్షణ అందిస్తోందన్నారు. వాలీబాల్ టోర్నీ విజేతలకు ట్రోఫీ, వాలీబాల్, నెట్, టీషర్టులను అందజేశారు. పోటీల్లో పాల్గొన్న జట్లకు వాలీబాల్ పంపిణీ చేశారు. ఎస్ఐ మనోజ్‌కుమార్, సర్పంచ్‌రవిశంకర్ పాల్గొన్నారు.

108 సిబ్బంది మానవత్వం

- చెట్టుపై నుంచి జారిపడిన వ్యక్తిని జోలీలో మోసుకుని ఆస్పత్రికి తరలింపు

వై.రామవరం: చెట్టుపైనుంచి జారిపడి లేవలేని స్థితిలో ఉన్న వ్యక్తిని 108 సిబ్బంది చికిత్స నిమిత్తం జోలీ లో మోసుకుని ఆస్పత్రికి తరలించారు. మడుగుకోట గ్రామానికి చెందిన తమ్మర్సి సోనియ (40) అనే వ్యక్తి చెట్టుపై నుంచి శనివారం మధ్యాహ్నం జారిపడడంతో లేవలేని పరిస్థితి నెలకొంది. ఆస్పత్రికి తరలించేందుకు కుటుంబసభ్యులు తక్షణమే 108కు సమాచారం అందించారు. దట్టమైన అటవీప్రాంతం కావడంతో మడుగుకోట గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్ల ఇవతల వరకు మాత్రమే 108 వాహనం వెళ్లగలిగింది. అక్కడి నుంచి 108 పైలట్ నవాజ్, ఈఎంటీ లక్ష్మి కాలినడకన గ్రామానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన సోనియాను ఆశా వర్కర్ బాలమ్మ సాయంతో జోలీలో సుమారు మూడు కిలో మీటర్ల మేర మోసుకుని వచ్చి అంబులెన్సులో స్థానిక సీహెచ్‌సీకి తీసుకువచ్చారు. వెంటనే ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు చికిత్స ప్రారంభించారు. వారిని ఆయన అభినందించారు. వారితో పాటు 108 వ్యవస్థను ప్రవేశపెట్టిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు



అరకులోయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న ఏటీడబ్ల్యూవో మల్లికార్జున్‌రావు

అరకులోయటౌన్: యండపల్లివలస గురుకుల బాలికల పాఠశాల, కొత్తభల్లుగుడ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు అనారోగ్యానికి గురికాగా వారికి మెరుగైన వైద్యం కోసం ఏటీడబ్ల్యూవో మల్లికార్జున రావు ఆదేశాల మేరకు స్థానిక ఏరియా ఆస్పత్రి, విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. దీనికి సంబంధించి ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు మాట్లాడుతూ యండపల్లివలస గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదవుతున్న ఝాన్సీకి చర్మ సంబంధిత వ్యాధి రావడంతో , అరకులోయ ఏరియా ఆస్పత్రికి శనివారం తరలించి, వైద్యుల సిఫార్సు మేరకు విశాఖ కేజీహెచ్‌కు తరలించినట్టు చెప్పారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి బాగుందన్నారు. కొత్తభల్లుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కె.జ్యోత్స్న శ్వాసకోశ వ్యాధితో బాధపడుతుండగా అరకులోయ ఏరియా ఆస్పతికి తరలించి వైద్యం అందించామని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏటీడబ్ల్యూవో మల్లికార్జున్‌రావు తెలిపారు.

విశేషంగా అప్పన్న నిత్యకల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శనివారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, సంకల్పం, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ ఘట్టాలతో కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

పకడ్బందీగా మిలాన్ ఏర్పాట్లు

మహారాణిపేట : నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 27వ తేదీ వరకు రెండు ఫేజ్‌లుగా జరగనున్న మిలాన్–2024 వేడుకల విజయవంతానికి పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆదేశించారు. జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఏడీసీ విశ్వనాథన్, ఇతర అధికారులతో కలిసి బీచ్ రోడ్‌లో జరుగుతున్న పనులను శనివారం పరిశీలించారు. మిలాన్ కార్యక్రమాల్లో నేవీ వైపు నుంచి ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేడుకలను వీక్షించేందుకు లక్షలాది మంది ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అధికారులకు సూచించారు. బీచ్ రోడ్డులో మొత్తం 30 ఎన్‌క్లోజర్లు, 30 ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. బందో బస్తుపై పోలీసు అధికారులకు చెప్పారు. ప్రజలు వీక్షించేందుకు అనువుగా బీచ్ ఏరియాలో బారికేడ్లు, తాగునీటి వసతి, బయో టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

■ "SPOKEN ENGLISH": In 60 days, New Batch (Mor & Even), Beside Axis Bank, PM Palem. PH: 8309911733. [WB-49237]

DISTANCE EDUCATION

■ పారామెడికల్ ల్యాబ్, నర్సింగ్, యోగా పంచకర్మ, యునాని ELe.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ ఎప్రైజర్, ఫిషరీ, www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 76832 [V- 2407]

ONE SITTING

■ BLiSc, MLiSc, MBA, MCA Admissions in AU & Nagarjuna University. Failed / Discontinued Students can Complete Degree in One Sitting. Ph : 79972 96796 [V-11868]

Real Estate

■ గాజువాక, చినగంట్యాడలో 1200 చ॥అ॥, 900 చ॥అ॥ ఫ్లాట్స్, కృష్ణానగర్ 80గ॥, 75గ॥, 150 గ॥, 180గ॥ సైట్స్, 26 లిఖ 3 ఫ్లోర్స్, 38లిఖ 3 ఫ్లోర్స్ 80 లిఖ 180 గ॥ బిల్డింగ్స్ కలవు. SVR : 90008 15178 [V-11631]

FLAT FOR SALE

■ నాయుడుతోట, వేపగుంట, శ్రీహరిపురం, పురుషోత్తపురం BRTS రోడ్ దగ్గర్లో 1050, 1300, 1600, 1750 Sft E/N/S Facing 2 & 3 BHK Apartment కలవు. ఫోన్: 95028 08244, 93904 80048 [V- 11708]

■ 1900 Sft 3 BHK 5Floor Building (1Floor -1 Flat) East Facing Nr. NAD BRTS Road Walkable Distance. Ground & 5th Floor. Ph : 93462 95717 [V-797186]

■ New Flat for sale in Visalakshi Nagar, 3BHK 1400 Sft East Facing.. Ready to Occupy. Contact Santosh : 91107 02234 [V-11410]

■ 1900 Sft 3BHK Flat For Sale at Raghuram Layout Anakapalli. Ground Floor, South Facing. Ph : 98482 55033 [V-11712]

■ 3 BHK DLX Flat 1673 Sft N/F, Each Floor One Flat Sound & Sound Layout, Bakkannapalem, Madhurawada. Ph : 98485 36092, 95505 11155 [V-5461]

■ లంకెలపాలెం RK లేఅవుట్, 2BR, 925 Sft వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు, కార్ పార్కింగ్, లిఫ్ట్. HDFC లోన్స్. ఫోన్ : 93965 58800, 92466 28802 [V- 6389]

■ Brand New Super DLX 3 B/R Flat 1900 Sft N/F 1st Floor 2 Casset A/C in Hall @ MVP Colony Sector-1. Ph : 98485 36092 [V-5462]

■ పెందుర్తి మహిళా ప్రాంగణం అఖిలేశ్వరి హాస్పటల్ దగ్గర 2BHK 990 Sft వాస్తు, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, NE కార్నర్, 40' రోడ్స్, నార్త్ ఈస్ట్ ఫేసింగ్, HDFC లోన్స్. ఫోన్ : 92466 28802, 93965 58800 [V- 6388]

■ 1065 sft, 1125 sft 2BHK PM Pelom Last bus stop 1495 sft Gayatri College, Backgate Cont: 9440129192, 9908718999 [C-777470]

■ 2BHK, 760Sft, E/F, 1st Floor, 2Wheeler Parking, with cupboards 13yrs old, Near NH-5, Lakshminagar, Marripalem, Rs.36Lakhs. 9296253753 [G-8185]

■ 2 BHK ఫ్లాట్ అమ్మకం: దువ్వాడ సైమన్‌నగర్, ఓషన్ గ్రీన్స్, మహానదిబ్లాక్, ఫ్లాట్ నెం. 407 (1166 Sft) అమ్మకం. ఉ. 9 నుండి -మధ్యాహ్నం 1 గం. లోపు సంప్రదించండి. ✆ 98487 52471 [B-1264509]

■ Newly Constructed Flats For Sale in Iskon City Nellore, Ready to Occupy. Loan Facility. Owner : 8142961601 [WB-49870]

■ Ready to Occupy : Harsha Residency 2 BHK E/W, 1200 sqft. + Car Parking, Full Furnished Solar Energy, 80' Feet Road, Venkatadri nagar, Sujata nagar, VSP 8764366909 [HA-96601]

FOR SALE

■ ఇల్లు స్థలము 250 గజములు అమ్మకానికి చోడవరం దగ్గర వెంకన్నపాలెం గ్రామంలో ఉన్నది. ఫోన్: 9515883375. [WB-50025]

HOUSE FOR SALE

■ పెందుర్తి జుత్తాడ & అక్కిరెడ్డిపాలెంలో G+3 (గ్రూప్ హౌస్) N/F, 1200 Sft 30 ఫీట్‌రోడ్ కార్ పార్కింగ్ సి.సి.కెమెరాలు బ్యాంక్‌లోన్ సదుపాయం NH-16 దగ్గరలో. ఫోన్: 89493 47651, 85229 04114 [V-797170]

■ పెందుర్తి – జుత్తాడలో 100 చ॥గ॥ E/N/Fలో సెల్లార్ + 2 BHK & మెయిన్ రోడ్డును ఆనుకొని S/E - 111, 98 చ॥గ॥లో షాపులు + 2 BHK - ఇల్లులుతో అమ్మకం. ఫోన్: 70750 16888 [V-3034]

■ * 214 Sqy N/E @ 2.20 Cr * 289 Sqy W/F 2 Floors @ 3.5 cr @ Madhurawada. A to Z Real Estate. Ph : 95421 56666 [V-5458]

■ పెందుర్తి - మారుతి షోరూం వెనుక సాయిపురం లే అవుట్‌లో 125 చ॥గ॥ S/F (1), N/F (2) సెల్లార్ + 2 BHK క్రొత్త ఇల్లులు అమ్మకం. లోన్ సౌకర్యం. ఫోన్ : 99854 49346, 98853 57879 [V-3027]

■ VUDA 3BHK Duplex House for Sale. 2400 Sft. With Car Parking at Sujathanagar Teachers Layout. Ph : 98482 15235, 0891-2558326 [V- 797181]

■ 400 Sq.yds (60x60) House South Facing For Sale at Sujathanagar 300 Meters From BRTS Per Sq.yds : 62000. Cont : 99599 13209, 90003 08662 [V-11703]

LAND FOR DEVELOPMENT

■ గజపతినగరం (VZM) NH-43 హైవేకు 100 మీటర్ల దూరంలో 71 సెంట్లు ఇండ్ల స్థలం డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. సంప్రదించండి : 83176 43885 [V-797161]

PLOT FOR SALE

■ 195 గజాలు స్థలం అమ్మబడును. బొంతువారి వీధి, 1వ వార్డు, 1వ బ్లాకు, D.No.1-63/1 (ఇంటి ప్రక్క స్థలం) నార్త్ వెస్ట్ కార్నర్ స్థలం, నర్సీపట్నం. ఫోన్ : 98492 01511 [V- 791154]

■ పరవాడ మండలం, సునపర్తి రోడ్, రావాడ గ్రామంలో 200 గజాలు ఈస్ట్ ఫేసింగ్ వుడా అప్రూవ్ స్థలం అర్జెంటుగా అమ్మకానికి కలదు. ఫోన్: 99896 01514 [V- 2390]

■ 220 Sq.Yds VUDA Approved Plot For Sale at Gudivada Village, Near Avanthi Engg. College, Tagarapuvalasa. Ph : 92900 76667 [V-2383]

■ VUDA 350 (N) Sq.yds SVLND (Phase-1) Simhapuri Colony, VUDA 267 N/W CMR Layout, MNR - 93931 20181, 76758 73076 [V-11867]

■ నవరవిల్లి నవోద రిసార్ట్స్ ఫేజ్-IIలో E/W/N/S ఫేసింగ్స్‌లో 800 to 1200 Sy వరకు ప్లాట్స్ కలవు. సీరియస్ బయ్యర్స్ మాత్రమే. సెల్ : 99484 46705, 95425 88664 [V- 11707]

■ Rusikonda - Bheemili Beach Road Nr. Kapuluppada - Chepaluppada 500-1000 Sqyds. Per Syd Rs. 13,000/-, VUDA Plot 200 Sqyds @ Rs.20,000. Ph : 88229 09999 [V- 3620]

■ GVMC వార్డు పరిధిలో స్టీల్‌ప్లాంట్‌కి 7km, లే అవుట్‌లో 111 గజాలు ఇంటి స్థలం 9 లక్షలు దగ్గరలో అన్ని సౌకర్యాలు EMI కలవు. ఫోన్: 81217 60605 [V-796981]

■ కొత్తవలస నుండి 6KM దూరంలో లక్కవరపుపేట గ్రామంలో టీనా గార్డెన్స్‌లో లే అవుట్‌లో 173, 176, 368 గజాలు వెస్ట్ ఫేసింగ్‌లో (30 ఫీట్ రోడ్), గజం : 2999/- మాత్రమే. డైరెక్ట్ పార్టీస్. ఫోన్: 94402 41936, 83281 97290 [V- 797171]

■ గాజువాకకు 16 కి.మీ., దేశపాత్రునిపాలెంకు 2 కి.మీ. GVMC లిమిట్స్‌లో వుడా Sqyd రూ.5000/-, పంచాయతీ ప్లాట్స్ Sqyd రూ. 2000/- మరియు ఫామ్ ల్యాండ్ Sqyd రూ.1500/- అగ్రికల్చర్ ల్యాండ్స్ కలవు. ఫోన్: 91542 33332 [V-791076]

■ కాపులుప్పాడకి దగ్గరలో బీచ్‌కి అతి చేరువలో బీచ్ వ్యూతో ఉడా ప్లాట్స్ GVMC అప్రూవల్, అన్ని వసతులతో అందుబాటులో ధరలలో బ్యాంక్ లోన్‌తో అమ్మకం. ఫోన్: 88970 30313 [V-11627]

SITE FOR SALE

■ గాజువాకలో లక్ష్మీకాంత్ బ్యాక్‌సైడ్ E/F 400 చ॥గ॥ స్థలం Sale / Development నకు కలదు. ఫోన్ : 98499 17258 / 99894 34857 [V- 796976]

TO - LET

■ 3 BHK, East Facing, With Car Parking, 2 Lifts, C-Block, Flat : 301, Sri Lakshmi Apartments, Sree Complex, In - Between Medicover and CMR Function Hall, Facing Hiway, Venkojipalem. Ph : 97013 47893 [V- 797130]

■ Indp. House For Rent, East Facing, 3 BHK & Puja, G/F, 1900 Sft with Car Parking @ Seethammadhara North Extn. Ph : 89192 30792, 98498 77385 [V-36459]

■ గజపతినగరం హైవేలో ఆనుకొని నూతనంగా నిర్మిస్తున్న 50x130 బిల్డింగ్ ఆఫీస్‌లకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు, బ్యాంకులకు అద్దెకు కావాల్సినవారు సంప్రదించండి. సెల్ : 9440196716. [S-1260543]

TO-LET COMMERCIAL

■ 1650 Sft, Semi Furnished Vinaygar Heights, Sampath Vinayaka Temple Road, Assilmetta. Ph : 76809 69623, 91823 33031 [V-4590]

Services

ALCOHOL

■ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి త్రాగే వారికి తెలియకుండా మా ఆయుర్వేదిక మందుతో మాన్పించవచ్చు సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. [HA-899]

BUSINESS OFFER

■ అన్ని నగరాలు, జిల్లాలు, మండలాలు వారీగా మీ ఆఫీసు/ఇంటి వద్దే 'ఈ-కామర్స్ బిజినెస్ సెంటర్స్' నిర్వహించగల నైపుణ్యత, ఆర్థిక స్తోమత గల స్త్రీ/పు, 'బిజినెస్ అసోసియేట్స్' కావలెను! ప్రతినెల ఫిక్స్ & అన్ లిమిటెడ్ సంపాదన పొందండి. ఫోన్: 7981283606 / 7013203996 [H-801481]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11574]

MARRIAGE SERVICE

■ ఉమాదేవి మ్యారేజ్ బ్యూరో కాపు, తెలగ, తూర్పుకాపు, నాయుడులులకు పెళ్ళి సంబంధాలు చూపబడును. రిజిస్ట్రేషన్ ఫీజ్ - 500/- ఈ ఫోన్ నెంబర్స్‌కి సంప్ర : 70132 05117, 82973 76762 [V-786718]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 797123]

RESTAURANT FOR SALE

■ Good Running HOTEL / RESTAURANT For Sale in Maddilapalem Jayabheri double road down just for 10 Lakhs. Contact For details : 97030 33572 [V- 11409]

Wanted

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 9030675274. [M-1233790]

■ ఏన్షియన్ట్ కెరీర్ కన్సల్టెన్సీ ఉద్యోగ అవకాశాలు, M/F వయస్సు: 18+, ఆకర్షణీయమైన జీతం కలదు. ఆసక్తి వున్న వారు మాత్రమే సంప్ర॥ 8019520131 [G-8693]

■ జిల్లాలోని అన్ని ఏరియాలకు మంచి వాక్చాతుర్యం గల ఉత్సాహవంతులైన, అనుభవజ్ఞులైన టెలీకాలర్స్, టీం లీడర్స్, నెట్‌వర్క్ మార్కెటింగ్ లీడర్స్ కావలెను. జీతం : 15,000/- పూర్తి ట్రైనింగ్ ఇవ్వబడును. పూర్తి వివరాలను వాట్సప్ చేయండి. అక్షయపాత్ర వెల్ఫేర్ సొసైటీ. ఫోన్: 90635 12235, 89856 57286 [V- 3033]

■ Vizagలో 18 సం॥ చరిత్ర కలిగిన కంపెనీ Expansion కొరకు 30 సం॥పై బడిన M/F, House Wives, Rtd Persons, Customer Relationship Managers కావలెను. Sal + Incen కలదు. ఫోన్: 70139 58349 [V-3032]

■ Wanted Part Time Lecturers M.Tech / M.Sc Studying or Completed Candidates For Evening Inter Classes @ Sugnan, Asilmetta, Vizag. Whatsapp your Details to : 77949 64757 [V-11858]

■ నూతనంగా ప్రారంభం అయిన మా బ్రాంచ్ అల్లూరి సీతారామరాజు విగ్రహంకి దగ్గర్లో గల ప్రముఖ అగ్రగామి సంస్థలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. 1). AGM - M/F, 2). మేనేజర్స్, మేనేజర్ ట్రైనీస్ : M/F, 3). టీమ్ ఇన్‌చార్జ్ స్త్రీలకు మాత్రమే. అర్హత : Govt, PVT, ఇన్సూరెన్స్, మార్కెటింగ్ రంగంలో పనిచేయువారు. వయస్సు : 35, ఆదాయం + ఇతర అలవెన్స్‌లు. ఇంటర్వ్యూలో నిర్ణయించబడును. ఇంటర్వ్యూ : ఈరోజు, రేపు. 99854 61280, 94405 59401 [V-692]

■ Wanted : Freshers to work on Cruise Ships for Proficient Careers. Age Limit 18-24. Send CVs to Email : crewmanning.in@gmail.com. Ph : 79955 33999, 81210 17055 [V- 776794]

■ స్కూలులో పనిచేయుటకు 45 సంవత్సరాల లోపుగల ఆడ ఆయా కావలెను. N.T. స్కూల్, 80 ఫీట్ రోడ్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-16. సెల్: 99590 94720, 93987 09459. [V-2402]

■ బ్యూటీషియన్ కోర్సు : బ్యూటీ అడ్వాన్స్ కోర్స్, Nail ART, మేకప్ కోర్సెస్ కూడా నేర్పించి సర్టిఫికెట్ ఇవ్వబడును. ఫోన్ : 83746 02666, 99633 57389 [V- 797121]

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు డాక్యుమెంట్ కలెక్షన్ మేనేజర్స్, ప్రాసెసింగ్ మేనేజర్స్, బ్రాంచ్ మేనేజర్స్, టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ M/F కావలెను. వయస్సు : 23 సం॥ల లోపు, జీతం : 20K to 30K, భోజనం వసతి కలదు. ఫోన్: 70956 48206 [V- 786713]

■ Wanted Site Engineers & Supervisors. Qualification : Diploma / B.Tech / any Degree (Freshers only). Cont : 63001 55248 [V- 797180]

■ మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించవచ్చు. (పార్ట్ / ఫుల్ టైం) 100% ఎటువంటి ఫీజులు ఉండవు. సంప్ర : 97015 05819 [V-797183]

■ Free Training Software Courses AI & BIG Data Analytics 22, 23 Pass, Any Degree @ Gajuwaka. Ph : 95733 66611, 99596 17457 [V-5447]

■ Wanted Experience Telecallers for Collections Visakhapatnam. Contact Number : 77805 31213 [V-11855]

■ వైజాగ్‌లో 20 సం॥ నిరంతరంగా కొనసాగుతున్న ప్రముఖ కంపెనీకి కొత్తగా Branches ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F, House Wifes, Rtd Persons, Managers కావలెను. Sal : Incen. అందించబడును. ఫోన్ : 95787 58676 [V-2991]

■ సీతమ్మధారలో గల మెడికల్ షాపులో ఫుల్ టైమ్ పనిచేయుటకు 2 సం॥లు మెడికల్ రిటైల్‌లో అనుభవం గల సేల్స్ బోయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. ఫోన్: 98665 39693 [V-11835]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. సంప్ర : 92462 34599 [V-3005]

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239062]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ మేసేజీలు పంపుతూ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95027 12418, 90306 12463 [M-1233787]

■ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ప్రోగ్రామ్ నందు, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ స్కూల్స్‌లో, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో కంప్యూటర్ ఫ్యాకల్టీ & కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సెల్ : 93918 35409. [A-1701]

■ 18-50 సం॥ మహిళలు/పురుషులు మా కంపెనీ కొరకు అర్జెంట్‌గా కావలెను. డైరెక్ట్ జాబ్ (ఏజెంట్లకు 5000/- కమీషన్) ఫ్రీ రూం+భోజనం+ జీతం : 25000/-. Ph: 8886733008 [HA-10851]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ : 18K. Ph: 9160900024, 9640400073 [HA-1223]

■ హైదరాబాద్ ఇంటి/వంటపని, పిల్లలను & ఇంట్లో ఉండి పెద్దవారిని చూసుకొనుటకు 45 సం॥ లోపు ఆడ పనివాళ్ళు కావలెను. జీతం: 15000/- భోజన వసతి కల్పించబడును. ఫోన్:9059263326. [HA-13984]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.